


# వెట్టి నుంచి తెలంగాణ మట్టికి విముక్తి

మూసీ శుద్ధీకరణతో నల్గొండకు గోదావరి జలాలు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

7



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం | 18 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08



## అట్టడుగు వర్గాల అభివృద్ధికి చారిత్రక అడుగు

"ప్రజలే అధిపతులు ప్రజాస్వామ్యమే ఆధారం"

ప్రాణాలకు ఆధారం ప్రజాపాలన

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి :** కులగణనతో అట్టడుగు వర్గాల అభివృద్ధికి చారిత్రక అడుగుపడిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మంత్రి తుమ్మల జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మంత్రికి ఇల్లందు క్రాస్ రోడ్ సింగరేణి గెస్ట్‌హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పూలమొక్క అందించి స్వాగతం పలికారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ..మిగతా 2లో

## తలసరి జీడీపీలో రంగారెడ్డి అగ్రస్థానం

అమరుల త్యాగ ఫలమే తెలంగాణ సాధన

ఘనంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు

48 గంటల వ్యవధిలోనే ఆరు గ్యారంటీల అమలు

రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

తలసరి ఆదాయంలో రంగారెడ్డి జిల్లా అగ్రభాగంలో నిలిచిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం యావత్ భారతదేశం లోనే రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది అంటే అది రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. గుర్గాగ్రామ్ జీడిపి 9.05 లక్షలు, బెంగుళూరు అర్బన్ 8.93 లక్షలు, గౌతమబుద్ధ నగర్/నోయిడా 8.40 లక్షలు, సంలేనా 8.10 లక్షలు, గోవా 7.63 లక్షలు, సిక్కిం 7.46 లక్షలు, దక్షిణ కన్నడ 6.69 లక్షలు, ముంబై 6.57 లక్షలు, అహ్మదాబాద్ 6.54 లక్షలు ఉండగా అన్నింటికీ మించి 11.46 లక్షల జీడీపీతో రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో దూసుక పోతుందని ఆయన పేర్కొన్నారు.





**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** అమరుల త్యాగ ఫలమే తెలంగాణను సాధించుకున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర నీటి పారుదల ..మిగతా 2లో

## ప్రజలదరికి ప్రగతి ఫలాలు

అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ..మిగతా 2లో



## బంధకాలకు విముక్తి

ప్రజా పాలన వేడుకల్లో మంత్రి పొంగులేటి

**వరంగల్, అక్షిత బ్యూరో:** నిజాం బంధకాలకు తెర పడి స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నామని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం 2025 ను పురస్కరించుకుని హన్మకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆవరణలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిజెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్, గుండు సుధారాణి, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో పాటు వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

ఎస్‌పి పరితోష్ పంకజ్

4

## ప్రజలందరికి ప్రగతి ఫలాలు



**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస రెడ్డి, జె.అనిరుధ్ రెడ్డి,జి.మధు సూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనితా మధు సూదన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పి డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభివృద్ధికి చారిత్రక అడుగు



**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ "ప్రజాపాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానం భారతదేశంలో కలిసిన చారిత్రక ఘట్టం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధుల త్యాగమే నేటి ప్రజాస్వామ్యానికి బలమైన పునాది" అని అన్నారు.ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులనే స్ఫూర్తిని ఈ దినోత్సవం గుర్తుచేస్తుందని తెలిపారు.

**రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్**

రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. "విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శం. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా పథకాలతో రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలిచింది"సీతారామ ప్రాజెక్ట్‌తో నీటి కల నెరవేరిందని, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపనతో జిల్లాకు ఖ్యాతి తెచ్చిందన్నారు.

భద్రాచల%శీ% రైల్వే లైన్ పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, బైపాస్ రోడ్, నేషనల్ హైవే పనులు ప్రగతిలో ఉన్నాయని వివరించారు. బీసీలకు గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకే కుల గణన చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. "ఇది అట్టడుగు వర్గాల అభివృద్ధికి చారిత్రక అడుగు. అందరూ కుల గణనలో సహకరించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలి. సంక్షేమ పథకాలు ప్రతి వర్గానికీ చేరేలా చూడటం మనందరి బాధ్యత" అని అన్నారు.ఈకార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, బీసీ సంఘ నాయకులు వెంకటాచారి, వారాధి సత్యనారాయణ, బసవపాత్రుని తిరుపతి, వారాధి రామాచారి, బి. సాంబయ్య, ఎస్. కృష్ణమాచారి, కూరపాటి లింగాచారి, పొడిచేటి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# తలసరి జీడీపీలో రంగారెడ్డి అగ్రస్థానం

**మొదటి పేజీ తరువాయి...**



శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పుర ప్రముఖులను, అధికార, అనధికారులను కసి ప్రజాపాలన నోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ తలసరి ఆదాయంలో రంగారెడ్డి జిల్లా అగ్రభాగంలో నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం యావత్ భారతదేశంలోనే రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచిం అంటే అది రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందన్నారు.గుర్గాగ్రామ్ జీడిపి 9.05 లక్షలు, బెంగుళూరు అర్బన్ 8.93 లక్షలు, గౌతమబుద్ధ నగర్/నోయిడా 8.40 లక్షలు, సంలేనా 8.10 లక్షలు, గోవా 7.63 లక్షలు, సిక్కిం 7.46 లక్షలు, దక్షిణ కన్నడ 6.69 లక్షలు, ముంబై 6.57 లక్షలు, అహ్మదాబాద్ 6.54 లక్షలు ఉండగా అన్నింటికీ మించి 11.46 లక్షల జీడీపీతో రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో దూసుక పోతుందని ఆయన పేర్కొన్నారు. అమరుల త్యాగాల ఫలితమే నాటి హైదరాబాద్ రాష్ట్రం నేటి తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావమని ఆయన తెలిపారు. నిరంతర పోరాటం ద్వారానే ప్రజల ఆకాంక్ష నెరవేరిందని ఆయన చెప్పారు. అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మించ బడిన తెలంగాణా రాష్ట్రంలో వారసత్వంగా వచ్చిన సంపాదనను పరిరక్షించుకోవడంతో పాటు ప్రజల ఆకాంక్షల ను నెరవేర్చడమే తమ ముందున్న కర్తవ్యమన్నా రు. అందులో భాగంగానే అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలులోకి తెచ్చిందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్ ప్రయాణం ,500 రూపాయలకే నిరుపేదలకు గ్యాస్ సిండర్ల పంపిణీ, గృహజ్యోతి పథకం కింద దారిద్ర్య రేఖకు గువన ఉన్న కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్న అంశాన్ని ఆయన గుర్తు చేశారు. అన్నింటికీ మించి దశాబ్ద కాలంగా తెల్ల రేషన్ కార్డుల కొరకు నిరీక్షిస్తున్న నిరుపేదలకు 51,874 కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు.ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి 10 లక్షలకు పెంపు వంటి అమలు ప్రభుత్వ దార్శనికతకు అద్దం పడుతోందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కోటి 26 లక్షల మం రైతులకు నాలుగు విడతలలలో 769.53 కోట్ల రుణమాఫీ జరిగిందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలతో ఎక్కువగా ప్రయోజనం పొందుతుంది రంగారెడ్డి జిల్లా ప్రజలని ఆయన తెలిపారు.ఉచితంగా ఆర్టిసి బస్సులలో ప్రయాణిస్తున్న మహిళలకు జారీ చేయబడిన జీరో టికెట్ల సంఖ్య 33.66 కోట్లు ఉండగా మహిళల ఆదా అయిన మొత్తం 1,462 కోట్లు రూపాయలని ఆయన చెప్పారు. 500 రూపాయలకు అంస్తున్న సిలిండర్ పథకం కింద 2.11 లక్షల కుటుంబాలకు 8.28 లక్షల సిలిండర్లు సరఫరా చేయగా వాటికి ప్రభుత్వం చెల్లించిన సబ్సిడీ 24.79 కోట్లని ఆయన చెప్పారు.అదే విదంగా గృహజ్యోతి పథకం కింద 3 .25 లక్షల కుటుంబాలు లబ్ది పొందగా ప్రభుత్వం సబ్సిడి రూపంలో 154.77 కోట్లు చెల్లించిందని ఆయన చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిమితి పెంచిన మీదట రంగారెడ్డి జిల్లాలో 70,336 మం రోగులు ప్రయోజనం పొందగా 177.86 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు పైన పేర్కొన్న గణాంకాలు ప్రతిబింబింప చేస్తున్నాయన్నారు. వీటన్నింటికి తోడు ప్రపంచ చిత్రపటంలో హైదరాబాద్ మహనగరానికి ప్రత్యేక గుర్తింపు లభించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొంచిందాని ఆయన తెలి పారు. అందులో బాగంగానే 30,000 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ తో తెలంగాణ రాష్ట్రం గేమ్ చెంజర్ అవుతుందన్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ లను కలిపి ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల నగరంగా రూపొంచాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఇందులో ఏఐ సిటీ, ఫార్మా సిటీ, లైఫ్ సైన్సెస్ హబ్ లు, సూపర్ సిటీ లు అంతర్భాగంగా ఉంటాయన్నారు.అంతే గాకుండా 41.5 కిలో మీటర్ల దూరం రేడియల్ రోడ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు రీజినల్ రింగ్ రోడ్ తో పాటు ఔటర్ రింగ్ రోడ్ ను కపేందుకు ఉద్దేశించబడిన రేడియల్ రోడ్ 300 అడుగుల వెడల్పుతో 4,000 కోట్ల రూపాయల నిర్మాణంతో చేపట్టామన్నారు.పరిశ్రమలకు హబ్ లకు మధ్య సురక్షితమైన ప్రయాణానికి ఇది దోహద పడుతుందన్నారు.చారిత్రక మూసి నది పునరిజ్జీవ లక్ష్యంగా రెండు దశలలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు.చెక్ డ్యామ్ ల నిర్మాణం, బోటింగ్ లతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి మూసీసుందరీ కరణ తోడ్పడుతుందన్నారు. 50 మీటర్ల మేర బఫర్ జోన్ అభివృద్ధికి దోహద పడడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు మూసి పునరజ్జీవ ప్రాజెక్ ఉపకరిస్తుందన్నారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఆయన ప్రస్తావిస్తూ సెప్టెంబర్ 17 కున్న ప్రాశస్త్యాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.1948లో ఆపరేషన్ పోలో తరువాత హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్ లో విలీనం ఆయిన రోజు అని తెలంగాణ సాయుధ పోరాటం అమరుల త్యాగ ఫలితంగా విలీనం జరిగిన రోజు అని ఆయన పేర్కొన్నారు.అదే క్రమంలో బాషా ప్రయుక్త రాష్ట్రాల పేరిట హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్ లో కపితే 1969 లో జరిగిన తొదశ,2011 లో జరిగిన మదశ ఉద్యమాలలో అమరులు చేసిన త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటని ఆయన అమరుల త్యాగానికి నివాళు లు అర్పించారు.ఈ వేడుకల్లో టియుఎఫ్ ఐడిసి ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రంగారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలక మధుసూధన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏఓ సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెంన అధికారులు, సిబ్బం, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేఎంఎస్ పారిశ్రామిక కార్మికుల ఫోరం అధ్యక్షునిగా సుధాకర్



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక కార్మికుల ఫోరం అధ్యక్షునిగా పోసానిపల్లి సుధాకర్ రెడ్డిని జాతీయ అద్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్ నియమించారు. జాతీయ అధ్యక్షుల ఆదేశానుసారం భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి వేలూరి సంతోష్ సుధాకర్ రెడ్డి కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక కార్మికులకు, వారి కుటుంబాలకు ఎల్లవేళలా తోడుగా ఉంటూ వారికి తన వంతు కృషి సహాయం ఎల్లపుడు చేస్తానని శపథం చేశారు. తన పైన విశ్వాసం ఉంచి తనకు బీజేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక కార్మికుల ఫోరం కు అధ్యక్షునిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్, జాతీయ కార్యదర్శి వేలూరి సంతోష్ లకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి కృష్ణ, వేలూరి ప్రశాంత్ పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్( ఓ)సిటీ ఎదురుగా గల ఐ ,డి,ఓ,సి మైదానంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి మంత్రి కొండా సురేఖ ప్రసంగించారు.

ఆంతకుముందు "విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐడిఓసీలో మంత్రి శ్రీమతి కొండా సురేఖ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహేత్ బాజ్ పాయి , డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆర్డీఓ , పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం -2024 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి, రవి, ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

**అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన సిపి**

తెలంగాణ ప్రజా పాలన పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అదాలత్ సెంటర్లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలను వుంచి... తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం

**కోదాడ అక్షిత ప్రతినిధి** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కోదాడ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం, బుధవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి సీనియర్ నాయకుడు, కోదాడ మాజీ సర్పంచ్, పయిడిమర్రి సత్యబాబు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో జాతీయ సమైక్యతా దినోత్సవం యొక్క విశిష్టతను వివరించారు. ప్రత్యేక రాష్ట్రంగా ఉన్న హైదరాబాద్ సంస్థానంలో ఆనాటి నిజాముల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి శ్రీకారం చుట్టి తెలంగాణ విముక్తి కోసం పోరాడిన చరిత్రను వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బంధగీ, కొమరయ్యలు ప్రారంభించిన ఈ పోరాటానికి కొంతమంది మతోన్మాదులు మతం రంగు పులిమి హిందూ ముస్లింల మధ్య మత గొడవలు సృష్టించి జాతి సమైక్యతను దెబ్బతీయడాని కుట్రలు చేస్తున్నారని వారు అన్నారు. కాబట్టి బీఆర్ ఎస్ పార్టీ ఈరోజు జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరుపుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్, మేదర లలిత, అలవాల వెంకట్, సంపెట ఉపేందర్ గౌడ్, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, కర్ల నర్సయ్య, జానీ ఆర్ట్స్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య గౌడ్, షేక్ ఆరిఫ్, షేక్ నిస్సార్, గొర్రె రాజేష్, షేక్ బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు



## ఫోటో గ్రాఫర్ కుటుంబానికి చేయూత



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ కుటుంబానికి రామన్నపేట మరియు చౌటుప్పల్ మండలాల ఫోటోగ్రాఫర్లు ఆర్థిక సహాయంగా వసూలు చేసిన 39700 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రోజు ఎన్నమాచారి జిల్లా సహాయ కార్యదర్శి భాషమల్ల సంతోష్ కాటంరాజు సీనియర్ ఫోటోగ్రాఫర్ జక్కా చలమందారెడ్డి రామన్నపేట మండలాధ్యక్షులు మెడబోయిన ఉపేందర్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు రామన్నపేట మండల కోశాధికారి కమల్ శెట్టి శ్రీకాంత్ కుటుంబ భరోసా ఇంచార్జ్ పగుడాల శివ గణేష్ మాజీ వైస్ ఎంపీపీ నాగటిఉపేందర్ చౌటుప్పల్ మండలం సహాయ కార్యదర్శి రోషన్న గారి రాఘవేంద్ర, మొగిలి రమేష్, కాట్రేగు సంజీవ,నాగటి రవి గంగాపురం శ్రీనాథ్ తదితరులు పాల్గొనడం జరిగింది..

## పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

### గుండాల పాఠశాలలో పనులు ప్రారంభం

### హాజరైన సిజిఅర్ సంస్థ ప్రతినిధులు

**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో**

పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.చంద్రకళ అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. బుధవారం నాడు అట్టి పనులను సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య మరియు ఆదిత్య ఇన్ఫోసిస్ వారు హాజరై పనులను పరిశీలించి, విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.చంద్రకళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థ చేసిన వాటర్ హార్వెస్టింగ్ ఫిట్, మెడిసినల్ ప్లాంటేషన్, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్ పనుల ఉపయోగం, విధానం విద్యార్థులకి తెలియజేశారు. రానున్న కాలంలో మొక్కలు పెంచని యడల ఎంతో ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ప్రాంగణం, ఇంటి వద్ద, కుటుంబ చేత మిత్రులు, బంధువులకు తెలియజేసి వెల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అలా చేసినప్పుడే ప్రమాదం నుండి బయట పడవచ్చని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులు పర్యావరణం కలుషితం అయి ఎన్నో రోగలపాలు అవుతున్నమని, దాని నుండి బయటపడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంఛార్జి పి.నాగేష్, కో- ఆర్డినేటర్ బత్తుల గణేష్, ఫిజికల్ డైరెక్టర్ వి.కృష్ణవేణి, అధ్యాపకులు బాలరాజు, రామకృష్ణ, కె.రవి, అర్.భాగ్యలక్ష్మి, ఎం.కృష్ణయ్య, పి.ఝాన్సిరాణి, పి.రాణి, ఎండీ. నిజాం జి.శిరీష, ఎం.గంగాభవానీ, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.





# నిజాయితీగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి

**సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్**




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో కొత్తగా నియమించబడిన గ్రామ పరిపాలన అధికారు(జీపీఓ)లకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం సబ్-కలెక్టరేట్ లో ప్రారంభమైంది.మొదటి రోజు బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రెవెన్యూ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, బాధ్యతాయుతంగా తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిందిగా జీపీఓలకు సూచనలు చేశారు. అలాగే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అంకితభావంతో, నిజాయితీతో పని చేయాలని జీపీఓలను ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు సురేష్, కృష్ణయ్య, రఘులు పాల్గొన్నారు.

## రాబోయే ముప్పు తప్పించే బాధ్యత మనదే

**ఆలేరు పాఠశాలలో అభివృద్ధి పనులు**

**ప్రారంభించిన సిజిఆర్ సంస్థ ప్రతినిధులు**



**ఆలేరు అక్షిత ప్రతినిధి**

రాబోయే తరంలో వచ్చే ముప్పు నుండి తప్పించే బాధ్యత మనందరి మీద ఉన్నదని, పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. బుధవారం నాడు అట్టి పనులను సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య మరియు ఆదిత్య ఇన్ఫోసిస్ వారు హాజరై పనులను పరిశీలించి, విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థ చేసిన వాటర్ హార్వెస్టింగ్ పిట్, మెడిసినల్ ప్లాంటేషన్, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్ పనుల ఉపయోగం, విధానం విద్యార్థులకి తెలియజేశారు. రానున్న కాలంలో మొక్కలు పెంచని యెడల ఎంతో ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ప్రాంగణం, ఇంటి వద్ద, కుటుంబ చేత మిత్రులు, బంధువులకు తెలియజేసి వెల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అలా చేసినప్పుడే ప్రమాదం నుండి బయట పడవచ్చని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులు పర్యావరణం కలుషితం అయి ఎన్నో రోగాలపాలు అవుతున్నమని, దాని నుండి బయటపడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంఛార్జి పి.నాగేష్, కో- ఆర్డినేటర్ బత్తుల గణేష్, సైన్స్ టీచర్ సైదులు, కానుగంటి శ్రీశైలం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

**ఎస్ పి పరితోష్ పంకజ్ ఐపిఎస్**



**మెదక్, అక్షిత బ్యూరో :** ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేది. ఆనాటి కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు రేడియోలో ఉపన్యసిస్తూ హైదరాబాద్ సంస్థానం..! భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు.

ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ.., ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ధ్యేయం అని, ఇది "ప్రజల పాలన" అనే లక్ష్యాన్ని




ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగిస్తూ.., తెలంగాణ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి, మన వంతు కృషి చేయాలని అన్నారు. చివరగా, ఈ ప్రజాపాలన దినోత్సవం ప్రజల కోసం సేవాభావం, సమానత్వం, న్యాయం అనే విలువలను గుర్తు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డి.యస్.పి. సత్తయ్య గౌడ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, యస్.బి. ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఐ.టి. ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియేల్, యస్.బి., డి.సి.ఆర్.బి. యస్.ఐ.లు సూపరింటెండెంట్ లు అశోక్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాం పాలనకు వ్యతిరేకంగా మట్టి మనుషుల తిరుగుబాటు.

**నిజాం రాచరిక పాలన రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతంరంగు పుయ్యవద్దు.**

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాతాళ్ల జంగయ్య**




**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల్లో భాగంలో ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిధిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాతాళ్ల జంగయ్య హాజరై మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువు లాంటి దోపిడీ దారులకు కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.మాతృభాష కోసం,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు దిక్కర స్వరం బాంచన్ దొర కాల్మొక్త అన్న వ్యక్తి మనిషి దొర ఏందీ రో నీ దొరతనం ఏందిరో అంటూ బంధువులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమిది . హైదరాబాద్ సంస్థానం రాజు ముస్లిం అయినప్పటికీ జమీందారులు జాగీర్ దారులు,భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాముకు మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం మహిళలను వస్త్రాలుగా లేకుండా ఊరేగింపులుగా చేయడం,బతుకమ్మలు ఆడించడం,మానభంగాలు చేయడం వంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందారులు జాగీర్దారులు,దేశముకులలో హిందువులు ఉన్నారు.ముస్లింలు ఉన్నారు.ఇదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లింల జీవితాలలో ఎటువంటి మార్పు లేదు తెలంగాణ భూస్వామ్యం ముస్లింలు కేవలం 2000 కుటుంబాలే కాగా పేద ముస్లింలు లక్షలాదిమంది ఉన్నారు.ఇందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండేవారు.ఈరోజు ఈ పోరాటం తోటి ఎలాంటి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని మత ఉన్మాదంగా మతోన్మాదంగా హిందూ ముస్లిం చరిత్రగా చరిత్రను వక్రీకరిస్తున్నారు.ఇదే బిజెపి ఆర్ఎస్ఎస్ ఈనాడు స్వతంత్ర ఉద్యమంలో కూడా పాల్గొనలేదు,తెలంగాణ సాయుధ పోరాటం లో ఆర్ఎస్ఎస్ ఊసే లేదు దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాలని ప్రజలు నిరంతరం చైతన్యవంతంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాసు, శాఖ కార్యదర్శులు పల్లపు విఘ్నేష్, జంగిలి రాజశేఖర్, సిపిఎం నాయకులు దాసు, సురేష్, జె. రవి, భిక్షపతి, మహాకాళీ, దేశపాక జంగయ్య, శ్రీను, వినయ్ కుమార్, నర్సింహ, యాదయ్య, శివ, స్వామి, భిక్షపతి, భానుప్రకాష్, పల్లపు హన్మంత్, పల్లపు బీరప్ప, పల్లపు మనోజ్, సుధాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు మండల కేంద్రంలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**అడ్డగూడూర్,అక్షిత ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. అదేవిధంగా అంతకుముందు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి అడ్డగూడూర్ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే తెలంగాణకు విముక్తి లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ కూరాకుల అరుణ,తుంగతుర్తి కో కన్వీనర్ వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు దేశపోయిన నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు లింగాల నరసింహ గౌడ్,కొత్తోజు నవీన్ కుమార్,జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యామ్ సుందర్, మండల కోశాధికారి మరాఠీ కుమారస్వామి,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బోయిని యాకస్వామి,భూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి,లింగాల ఈశ్వర్ గౌడ్ నిమ్మల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అద్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం..




శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. 17 సెప్టెంబర్ రోజున నిజాం సర్కార్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుధులై తిరగబడ్డ రోజు నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు రజాకార్ల రాకాసి మూకలను అనచి వేసి తెలంగాణకు విముక్తిని కలిగించిన ఉక్కుమనిషి స్వతంత్ర సమరయోధుడు నిరంతరం దేశ ప్రజల కోసం తపించిన భారత మాజీ ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ముందుగా ధన్యవాదములు తెలియజేసుకుంటూ బుధవారం రోజు విమోచన దినం సందర్భంగా మియాపూర్ 108 డివిజన్ లోని ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ప్రాంగణంలో రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు, మాణిక్ రావు,విజయేంద్ర సింగ్ నాగులు, పట్టాభిరామ్ , గణేష్ ముదిరాజ్ శ్రీను,శివ ప్రసాద్,రత్న కుమార్ ,ప్రభాకర్,చందు, రాము,రాహుల్ ,రవీందర్ నాయక్, మోహన్ నాయక్, మన్యం,మియాపూర్ 108 డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ ఎస్సీ ఉపాధ్యక్షులు కళ్లెం పకీర్, ఎస్సీ మోర్చా కోశాధికారి కొండపల్లి సమ్మయ్య, పత్తి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.



రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ లో రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బి ఆర్ఎస్ నేతలు జాతీయ జెండాను ఎగురవేసి అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ.... భారతదేశం ఆంగ్లేయుల పాలన యునైటెడ్ కింగ్‌డమ్ నుండి 15 ఆగస్టు 1947 రోజున భారత దేశంగా స్వాతంత్ర్య పొంది, చట్టం పరిధి 1947 ప్రకారం సార్వభౌమాధికారాన్ని భారత రాజ్యాంగ సభకు బదిలీ చేయడం దరిమిలా భారత స్వాతంత్ర్య దినోత్సవం జరుపు కోవడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారు, అప్పటి హైదరాబాద్ రాష్ట్రం ప్రత్యేక సంస్థానముగా చెలామణి అవుతూ 17 సెప్టెంబర్ 1948 న భారత యూనియన్‌లో విలీనం అయిన శుభ సందర్భముగా అప్పటి నుండి స్వేచ్ఛా వాయువులు తీసుకుంటున్న తెలంగాణ ప్రజానీకం విలీనం పట్ల హర్షం ప్రకటిస్తూ స్వాతంత్ర దినోత్సవం జరుపు కోవడం సంతోషకరంగా ఉన్నదని అన్నారు.అందుకు గాను బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మణికొండ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, భాను చందర్, సుమనళిని, గోరుకంటి విఠల్, బాబు రావు, సుమన్, కందాడ ప్రవీణ్ కుమార్, మహేందర్, తిరుపతి, శివ, కృపాకర్, ఎల్లస్వామి, సురేఖ, మహేష్, దస్తగిరి తది తరులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు కలసి కట్టుగా మర్రిచెట్టు కూడలిలో మువ్వన్నెల జండా పండుగ జరుపు కోవడం జరిగినది.

## ప్రాణ భయంతో " ప్రయాణం"..

# గుంతలే గేట్లు

**బొగ్గు , ఇసుక లారీలు దూసుకెళ్లగా రహదారి యమపాశంగా మారింది.**

**ప్రజాపాలన లో ప్యాచ్‌వర్క్ సరిపోతుందా? పూర్తి పునర్నిర్మాణం కోసం ప్రజల డిమాండ్.**

**మణుగూరు-బయ్యారం రహదారి ప్రతి ప్రయాణం ఒక సవాలే**

**ప్రజల ప్రాణాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం**







భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు,బయ్యారం క్రాస్ రోడ్ మీదుగా వెళ్ళే జాతీయ రహదారి ప్రస్తుతం ప్రయాణికులకు యమపాశంగా మారింది. ఎగిసే దుమ్ము, లోతైన గుంతలు, రోడ్డు పూర్తిగా పాడైపోవడం వలన వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.

**బొగ్గు లారీలు గుంతల రహదారి**

మణుగూరులోని సింగరేణి గనుల నుంచి బొగ్గు రవాణా చేసే వందలాది లారీలు ప్రతిరోజూ ఈ రహదారిపై దూసుకెళ్తున్నాయి. ముఖ్యంగా బిటిపిఎస్‌కు (బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రం) సరఫరా చేసే లారీలు భారంగా నడవడం వల్ల రహదారి పూర్తిగా కుంగిపోయి వందలాది గుంతలు ఏర్పడ్డాయి. "బొగ్గు లారీలు లేకుంటే ఈ రోడ్డు అంత త్వరగా ఇలాగే పాడయ్యేది కాదు. లారీలు వందల టన్నుల లోడుతో తిరుగుతుండటమే గుంతలకి అసలు కారణమని ప్రజలు అంటున్నారు".

**ఇసుక లారీల అదనపు దెబ్బ**

బొగ్గు లారీలతో పాటు ఇసుక లారీలు అధిక లోడుతో ఈ రహదారిపై దూసుకెళ్లడం పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది. ఫలితంగా రహదారి డాంబర్ గుజ్జు అయి,గుంతలుగా ఏర్పడి చిన్న వాహనాలు ప్రయాణించడం కష్టసాధ్యమైపోయింది.

**ప్రమాదాల చరిత్ర మారని దృశ్యం**

ఇది కొత్త సమస్య కాదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలోనూ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ రోడ్డు రూపకల్పనలో ఎలాంటి మార్పులు రాకపోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. చాలాసార్లు ప్రాణనష్టం జరిగినా సంబంధిత శాఖలు,ప్రజా ప్రతినిధులు , ప్రభుత్వాలు మాత్రం ప్యాచ్‌వర్క్‌తో సరిపెట్టుకుంటున్నాయి.

**ప్రయాణికుల కష్టాలు**

అత్యవసర వాహనాలు, అంబులెన్స్‌లు రహదారిపై గుంతల్లో దిగబడిపోవడం ఘటనలు వెలుగుచూసాము. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, ప్రజలు ప్రతిరోజూ ఈ దారిలో ప్రయాణిస్తూ ప్రాణభయంతో జీవిస్తున్నారు.

**నిపుణుల హెచ్చరిక**

"ఈ రహదారికి తాత్కాలిక ప్యాచ్ వర్క్ కాకుండా పూర్తి స్థాయి రీకన్స్ట్రక్షన్ అవసరం. అదనంగా బొగ్గు, ఇసుక లారీలు అధిక లోడుతో వెళ్లకుండా కట్టడి చేయకపోతే ఎన్ని సార్లు కొత్త రోడ్డు వేసినా తిరిగి ఇలాగే పాడవుతుందని మేధావులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల డిమాండ్**

గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో మణుగూరు,బయ్యారం రహదారిని శాశ్వత ప్రణాళికలో పునర్నిర్మించాలని, ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రక్షణ ఏర్పాట్లు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు."ఇది కేవలం రహదారి సమస్య కాదని గ్రామీణ,గిరిజన ప్రజల జీవన ప్రమాణాలు, భద్రత, గురించి" పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వేంకటేశ్వరు ఈ సమస్యకు పూర్తిస్థాయిలో శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలు కోరుతున్నారు.

# కమ్యూనిస్టుల పోరు ఫలితమే విలీనం

**నిజాం ఆకృత్యాలకు తెర**

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**



వలిగొండ/ అక్షిత న్యూస్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి పార్టీని తిప్పి కొట్టండి అని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పార్టీ నూతన ఆఫీస్ స్థలంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాలు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పీడిత తాడిత, వ్యవసాయ కూలీలు, కార్మికులు అనేకమంది ఈ పోరాటంలో నైజాముకు వ్యతిరేకంగా పోరాడడం జరిగింది. భూమికోసం ,భుక్తి కోసం జరిగిన పోరాటంలో 4500 మంది ప్రాణాలు అర్పించారు 3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసుకొని గ్రామాలను కాపాడుకోవడం జరిగింది. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన కమ్యూనిస్టు యోధులు అని అన్నారు. అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వలిగొండ ప్రాంతం కూడా ఒక పోరాట కేంద్రంగా పనిచేసిందని నైజాం నవాబు రజాకారులకు వ్యతిరేకంగా వేములకొండ, అరూరు, పులిగిల్ల, సుంకిశాల అనేక గ్రామాలలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన దాంట్లో కమ్యూనిస్టు పార్టీ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు ఆరూరు గ్రామంలో సాయిధ పోరాట స్తూపాల వద్ద నివాళులర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, నరిగే యాదయ్య,బొడిగ సుదర్శన్,కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్,మేడి దేవేందర్, బత్తుల బిక్షపతి, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# వెట్టి నుంచి తెలంగాణ మట్టికి విముక్తి

**మూసీ శుద్ధీకరణతో నల్గొండకు గోదావరి జలాలు**

**ప్రజా సంక్షేమమే ధ్యేయం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తూ..."వెట్టి నుంచి తెలంగాణ మట్టికి, ఈ ప్రాంతానికి" విముక్తి కలిగిన సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజాప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.భారతదేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు ఎంతోమంది కృషి చేసినట్లుగానే ,తెలంగాణ సాధనకు అనేక మంది అమరులయ్యారని, తెలంగాణ ఉద్యమంలో నల్గొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, అంతేకాక నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సెప్టెంబర్ 17న విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే. అమరుల త్యాగం వెలకట్టలేనిది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో అమరులైన తెలంగాణ బిడ్డలందరికి ఆయన నివాళులు అర్పించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి "చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం" గా నామకరణం చేశామని, అలాగే హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు.ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో కొత్త ఉద్యోగకల్పన కోసం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించడం జరిగిందని,రాష్ట్ర మహిళలలందరికీ మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామని, మహాలక్ష్మి పథకం కింద నిరుపేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నామని చెప్పారు. పేదవారి ఆత్మగౌరవ ప్రతీకలైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించుకుని గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటున్నామని,నిరుపేదలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని,చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ఏక కాలంలో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామన్నారు. నల్గొండ జిల్లాలో 2 లక్షల 33 వేల 981 మంది రైతులకు 2044.83 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. రుణమాఫీలో నల్గొండ జిల్లాకు అత్యధిక లబ్ధి జరగడం సంతోషమన్నారు.ప్రజా గాయకుడు గద్దర్ గారి పేరిట సినీ అవార్డులు ఏర్పాటు చేసి అవార్డులు ఇచ్చామని,అందెశ్రీ రాసిన "జయ జయ హే తెలంగాణ" ను రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నామని, తెలంగాణ తల్లి రూపానికి రాజ ముద్ర వేసుకున్నామన్నారు.రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టరేట్ల దాకా తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. బహుజన ప్రజారాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించుకున్నామని,మహిళలకే పూర్తి అధికారం ఇస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేశాం. మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యము అందులో భాగంగానే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎస్ఎల్ బీసీ నల్లగొండ నందు 1.2 ఎకరాల్లో రూ. 5 కోట్లతో మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని స్వయం సహాయక సంఘాల మహిళలే నిర్వహిస్తారన్నారు.ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని, నల్లగొండ లో పనులు శరవేగంగా జరుగుతున్నాయని ,మిగిలిన (5) నియోజకవర్గాలలో నిర్మాణ పనులు టెండర్ దశలో ఉన్నాయని,త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించి నిరుపేదలకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు.2004 సంవత్సరంలో 1900 కోట్ల అంచనా వ్యయంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి ఎస్ఎల్ బీసీకి శంకుస్థాపన చేయించామని, 2004 నుండి 2014 వరకు 70శాతం పనులు పూర్తయితే 2014 తర్వాత వచ్చిన ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టిందని, ఇలా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్ఎల్ బీసీ టన్నెల్ నిర్మాణ పనులు మన ప్రజా ప్రభుత్వం ఏర్పాడ్డాక మళ్ళీ ప్రారంభించుకోవడం జరిగిందని, ఇటీవల దురదృష్టావశాత్తు జరిగిన ప్రమాదం వల్ల పనులు మళ్లీ ఆగిపోవడం జరిగిందని,ఆగిన లైనింగ్ పనులు తిరిగి ప్రారంభించి 2027 డిసెంబర్ వరకు పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 8 లేన్ల నిర్మాణం, వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్టుకు అనుమతులు రావడం నాకు మిక్కిలి సంతోషమన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎం ఎల్ సి శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, లైబ్రరీ చైర్మన్ హాఫీజ్ ఖాన్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

# తెలంగాణ విలీనం కమ్యూనిస్టుల సాయుధ పోరాటంతోనే జరిగింది

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** భారతదేశంలో తెలంగాణ ప్రాంత విలీనం 1948 సెప్టెంబర్ 17వ తేదీ న కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటంతో నే సాధ్యం అయిందని ఇది ముమ్మాటికీ కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట 77వ వార్షికోత్సవం ముగింపు సభ సత్తుపల్లి పట్టణంలోని లలిత కుమారి హాస్పటల్ రోడ్డులో పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి





నిమ్మటూరు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆదినారాయణ పాల్గొని జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ నైజాం నవాబు ప్రైవేటు సైన్యం రజాకార్ల యొక్క అరాచకాలను ఆగడాలను వ్యతిరేకిస్తూ తెలంగాణలో 1948 సెప్టెంబర్ 17వ తేదీ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ముగ్ధూం మోహియుద్దీన్ ఆధ్వర్యంలో సాగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం బాంచన్ దొర అన్న వారి చేత బంధూకులు పట్టించి దొడ్డి కొమరయ్య చికలి ఐలమ్మ షేక్ బందగి ఇలాంటి ఎందరో మట్టి మనుషులను పోరాట యోధులుగా మహోన్నతులుగా తీర్చిదిద్ది తెలంగాణలో సాగించిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టుల ఆత్మ తర్పణంతో పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అట్టి చరిత్రను నేడు బిజెపి తెలంగాణ పోరాటంలో ఏ పాత్రాలేని దేశ స్వాతంత్ర పోరాటంలో ఏ చరిత్రా లేని బిజెపి ఆర్ఎస్ఎస్ లు కులమతాలకు అతీతంగా నైజాం నవాబు పై తెలంగాణ ప్రజలంతా ఏకమై సాగించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని కులాలు ,మతాల మధ్య జరిగిన పోరాటం అని చిత్రీకరించి ఈ దేశంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలకు పాల్పడుతూ తెలంగాణలో సైతం చరిత్రను వక్రీకరించి మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని అట్టి చరిత్ర లేని, తెలియని చరిత్ర హీనులను తెలంగాణ రాష్ట్ర ప్రజలు క్షమించరని హెచ్చరించారు. చరిత్రను వక్రీకరించాలని చూస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య ,పట్టణ కమిటీ సభ్యులు రాజశేఖర్, లోకల్ ఆటో యూనియన్ నాయకులు నాయకులు కేశవరావు, సీమోను వెంకటేశ్వరరావు, రాంబాబు, సత్యనారాయణ ,ప్రసాద్ ,వెంకటేశ్వర్లు ,రాము ,రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కంటి సంరక్షణ కోసం విన్ విజన్‌తో గీతం అవగాహన...



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** గీతం కమ్యూనిటీకి నాణ్యమైన కంటి సంరక్షణ ప్రయోజనాలను అందించడానికి హైదరాబాదులోని విన్ విజన్ ఐ హాస్పిటల్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ఒప్పందంలో భాగంగా, గీతం,హైదరాబాదు ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు,గ్లాకోమా,కంటి శుక్లం, రెటీనా స్క్రీనింగ్ లతో సహా వార్షిక సమగ్ర కంటి పరీక్షలు విన్ విజన్ వైద్యుల బృందం చేపట్టనుంది.శస్త్రచికిత్సలు, ఇతరత్రా చికిత్సలు, కళ్లద్దాలు, మందులను ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులకు వాస్తవ రుసుములో ప్రత్యేక తగ్గింపు ఇవ్వనున్నారు. అంతేగాక,కంటి ఆరోగ్య అవగాహనపై కూడా విన్ విజన్ వైద్యులు దృష్టి పెడతారు.అందులో భాగంగా, గీతం ప్రాంగణంలోనే స్క్రీనింగ్ క్యాంపులు,డిజిటల్ ఐ స్ట్రెయిన్, కంటి సంరక్షణ,మెరుగైన దృష్టి వంటి వాటిపై చర్చాగోష్ఠులు, కార్యశాలలు నిర్వహిస్తారు.గీతం ఆతిథ్య విభాగం,క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్,మానవ వనరుల విభాగం ప్రతినిధి, అకడిమక్స్ విభాగం అధికారులతో కలిసి ఈ ఒప్పంద పత్రాలను అందుకున్నారు.విన్ విజన్ తరఫున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కిన్నెర నిమ్మగడ్డ ప్రాతినిధ్యం వహించారు.

# వలిగొండలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**వలిగొండ/అక్షిత న్యూస్:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ సారధ్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం,ప్రసాద్ నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష, కో కన్వీనర్లు మందుల లక్ష్మి, పల్లెర్ల నరసింహల ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు జాతీయ పతాకావిష్కరణ, మోడీ పుట్టిన రోజు సందర్భంగా ప్రధాన కూడలిలలో, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రజాకారుల కబంధ హస్తాల నుండి తెలంగాణకు నిజమైన విముక్తి సెప్టెంబర్ 17వ తేదీన జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, రానున్న రోజుల్లో వారి నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి చెందాలని ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, బందారపు లింగస్వామి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బంధారపు రాములు, శిలోజు శ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేశం, పాక పుల్లయ్య , మైసొల్ల రామనర్స్, బిక్షం, మండల పదాధికారులు లోడే లింగస్వామి గౌడ్, దయాకర్, నాగరాజు, వెంకటేశం ,రంజిత్ రెడ్డి, రామచంద్రు, అంజమ్మ, మచ్చగిరి, మహేష్, నరేందర్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా రెపరెపలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జెడ్పీ సిబ్బంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## రాయపోల్ లో ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**భారతీయ జనతా పార్టీ వీరపట్నం మండల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**





**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా పార్టీ ఆదేశాలతో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఇబ్రహీంపట్నం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గోదాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వీరపట్నం మండలంలోని రాయపోల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ వీరపట్టణం మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ హాజరు కావడం జరిగింది.. ఈ సందర్భంగాఆయన మాట్లా డుతూ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినం సందర్భంగా వీరపట్నం మండలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉంది అని, ప్రధాని నరేంద్ర మోడీ దేశం పట్ల అంకితభావంతో,అహర్నిశలు దేశ ప్రయోజనాలే ముఖ్యమని,దేశ ప్రయోజనాల కోసం అహర్నిశలు పనిచేస్తున్న స్ఫూర్తి ప్రతి ఒక్క యువకుడు ఆయన అడుగుజాడలలో నడిచి దేశాన్ని మరింత ముందుకి తీసుకుపోవాల్సిన బాధ్యత యువ కుల పైన ఉందని ఆయన తెలియజేశారు.

అదేవిధంగా నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రాయపోలు గ్రామంలో యువకులు నరేంద్ర మోడీ చిత్రపటం ముందు కేకు కోసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పో రెడ్డి నరసింహారెడ్డి,బోస్ పల్లి ప్రతాప్, పోరెడ్డి అర్జున్ రెడ్డి, నోముల దయానంద గౌడ్, నిట్టు శ్రీశైలం, దొండ రమణారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్వేత శ్రీనివాస్ రెడ్డి, బాలశివుడు, కన్వీనర్ ముదుపోజు రమేష్ చారి, కోకన్వీనర్ అర్జున్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నిట్టు శ్రీనివాస్, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన జిల్లా,మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**నర్సంపేటలో ఘనంగా వేడుకలు**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**









**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించిన సెప్టెంబర్ 17 సందర్భంగా, ఈ రోజును నర్సంపేటలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, తెలంగాణ ప్రజలు మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయారని గుర్తు చేశారు. అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో నిజాం పాలనపై సైనిక చర్య జరిపి, తెలంగాణకు విముక్తి కల్పించారని తెలిపారు. అదేవిధంగా, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మళ్ళీ నయా నిజాం పాలనను ప్రజలు అంతమొందించి, ప్రజా పాలనను తిరిగి తీసుకొచ్చినందుకు ఈ రోజును ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ప్రజా పాలన దినోత్సవం వేడుకల అనంతరం, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గంలోని దుగ్గొండి, చెన్నారావుపేట మండలాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా దళితవాడల అభివృద్ధిపై దృష్టి సారించి, రూ. 14 కోట్ల 50 లక్షల విలువైన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దుగ్గొండి మండలంలో తొగర్రాయి, మందపల్లి, మధిర, అడవిరంగాపురం గ్రామాల్లో పనులు ప్రారంభించారు. అలాగే, చెన్నారావుపేట మండలంలో లింగాపురం, ఉప్పరపల్లి, కోనాపురం, అక్కలచేడ, బోజేరువు, లింగగిరి, అమీనాబాద్ గ్రామాల్లో ఈ పనులు మొదలయ్యాయి.గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఈ నిధులను కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు త్వరలోనే నిధులు కేటాయిస్తామని, మహిళా సంఘాల భవనాలకు కూడా నిధులు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అభివృద్ధి పనులతో పాటు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకోబ్‌రెడ్డి మేనల్లుడు బొదే రజినీకర్ రెడ్డి మరణించగా, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. రజినీకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండె రామానంద్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు, ఇతర గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా స్వాస్థ్ నారీ,సశక్త్ పరివార్ అభియాన్


**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**



**వరంగల్, అక్షిత బ్యూరో:** దేశ మహిళల ఆరోగ్యమే ధ్యేయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ఈ కార్యక్రమమును ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు డాక్టర్ కిషోర్ కుమార్ చే పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేటలో ప్రారంభించారు. వరంగల్లో స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమం విజయవంతంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమ అమలు జరుగుతుందని తెలిపినారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంజీఎం సూపరిండెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ రీజినల్ ఐ హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, రాజమణి జిల్లా సంక్షేమ అధికారిని,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో నేటి నుంచి స్వచ్ఛతా హి సేవ-2025





**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి :** స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమాన్ని సి. నారాయణ రెడ్డి, బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతతో పల్లెలు మెరవాలని, అన్నీ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు. స్వచ్ఛోత్సవ్ ఇతివృత్తతో కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు, 15 రోజుల పాటు జిల్లాలోని అన్నీ మండలాలు, అన్నీ గ్రామాలలో జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ 15 రోజుల్లో అన్నీ గ్రామాలలో నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు,ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, పారిశుద్ధ్య కార్మికులకు కిట్ లను అందజేసి , సఫాయి మిత్ర సూరక్షా శిబిర్ కార్యక్రమం, శ్రమదాన కార్యక్రమాలు, చెత్త నుంచి కళాకృతులు తయారు చేయడం, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, పాఠశాలలు, గ్రామాలలో స్వచ్ఛతా ర్యాలీలు, స్వచ్ఛతా ప్రతిజ్ఞలు,విద్యార్ధులు, మహిళా సంఘాలతో కలిసి అన్ని శాఖలు సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు.పాఠశాల విధ్యార్ధులకు వ్యాసరచన , స్వచ్ఛత పై చిత్రలేఖన పోటీలు , ఇట్టి కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో యువత, స్వయం సహాయక సంఘాలు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చేపట్టాలని, మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కె.శ్రీనివాస్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), శ్రీలత డి.ఆర్.డి.ఓ, సిహెచ్. కృష్ణారెడ్డి, సిఇఓ-జడ్.పి, శ్రీ సురేష్ మోహన్-డి.పి.ఓ, యన్.సుభాషిణి అడిషనల్.డి.ఆర్.డి.ఓ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.